జోన్-4 పరిధిలో కౌన్సెలింగ్ ప్రశాంతం

విశాలాంధ్ర -కడప : వైద్య మరియు ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం పరిధిలో శుక్రవారం పాత రిమ్స్ లోని స్థానిక ఆ కార్యాలయంలో హెడ్ నర్సులు నుంచి గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్లు గా పదోన్నతులు కల్పించారు. మొత్తం రీజనల్ పరిధి లోని రాయలసీమ జిల్లాలో పని చేస్తున్న నలుగురు హెడ్ నర్సు లకు గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్లు గా పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా ఆ శాఖ -2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 31, ఆగస్టు 2024 | 8 పేజీలు

అర్హత లేకున్నా

ఫార్మసీల నిర్వహణ

- అద్దె పట్టాలతో మెడికల్ దందా
- దుకాణాల్లో కనిపించని ఫార్మసీ పట్టభద్రులు
- నామమాత్రంగా నియంత్రణ అధికారుల తనికీలు

అన్నమయ్య జిల్లాలోని అనేక మెడికల్ దుకాణాల్లో నిబంధనలు పాటించడం లేదు. అనేక చోట్ల అర్హత లేని వారు సైతం మెడికల్ దుకాణాలు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అనేక మందుల దుకాణాల్లో వైద్యం సైతం చేస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. ఇవన్నీ తెలిసిన మామూళ్ల మత్తులో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నా రనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

విశాలాంధ్ర-రాయచోటి : మందుల దుకాణాల్లో తప్పనిసరిగా అర్హులైన ఫార్మసిస్టుల సేవలను వినియోగించాలి. వైద్యులు రాసిచ్చిన చిట్టీలను(ప్రిస్క్రిప్షన్) ఫార్మసిస్ట్ మాత్రమే పరిశీ లించి మందులు అందించాలి రిజిస్టర్ ఫార్మసిస్ట్ కచ్చితంగా ఉండేలా ఔషధ నియంత్రణ అధికారు లు చర్యలు తీసుకోవాలి. ఇవి గతంలో పలుమార్లు రాష్ట్ర ఔషధ నియంత్రణ (డిసిఏ) జారీ చేసిన ఆదేశాలు అమలు కావడం లేదు. అందుకు వ్యతిరేకంగా మెడికల్ దుకాణాల నిర్వహణ సాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నా యి. మందుల కోసం ప్రిస్క్రిప్షన్ తీసుకెళ్తే అందులో ఉన్న మందులు ఏంటో అర్థం కాక రోగి చెప్పిన లక్షణాల ఆధారంగా తమకు తెలిసిన మందులు ఇవ్వడం, ఇంకొందరికి అన్నీ తెలిసిన నాసిరకం మందులు అంటగట్టి అడ్డగోలు గా దోచుకుంటు న్నారన్న ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్ముతు న్నారు. ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్నా రు. కొంద రు మెడికల్ షాపులు యజమానులు చాలాచోట్ల అర్హత లేని వ్యక్తులు మందులు దుకా ణాలు నిర్వహిస్తున్నారని విమర్శలు వినిపిస్తునా ్నయి. వందల సంఖ్యలో ఉన్న దుకాణాల్లో సగానికి పైగా దుకాణాలు ఇతరుల -2లో

పర్యావరణ పరిరక్షణ

అందరి బాధ్యత

- ప్రతిఒక్కరూ మొక్కను నాటి సంరక్షించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించాలని,వృక్షో రక్షితి రక్షిత: అని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. శుక్రవారం పెండ్లిమర్రి మండలం యోగివేమన విశ్వవిద్యాలయం ఆవరణ నందు అటవీ శాఖ ఆధ్వర్యంలో వానమహో త్సవం 2024 కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వన మహోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలో అతి ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పూర్వం వన సంపద ఎంతో ఉండేదని ప్రస్తుతం వన సంరక్షణ లేకుండా పోతోందని చెప్పారు. ఈ సంవత్సరం అమ్మ పేరు మీద మొక్కను నాటాలని, సుజలాం, శు ఫలాం, మలయాజ శీతలం, సస్యశ్యామలం అన్న మాటకు వివరిస్తూ, భరతమాతకు, తెలుగు తల్లికి నమస్కారం చేసిన వారమవుతామని అన్నారు. వాతావరణం లో సమతుల్యం లేనప్పుడు ఏకైక మార్గం మొక్కలు నాటడం అని చెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించాలని చెప్పారు. ఏదో -4లో

గండికోటకు జలకళ

విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ప్రాజెక్టుకు నీటి ప్రవాహం కొనసాగుతుండటం వల్ల ప్రాజెక్ట్‌లో నీటి మట్టం రోజురోజుకు పెరుగుతుంది. దీనితో ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో సుమారు 20టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత 20రోజులుగా ప్రాజెక్ట్‌లోని నీరు చేరుతుండడంతో గండికోటకు జల కళ సంతరించుకోవడంతో పర్యాట కులు పెద్దఎత్తున చేరుకొని -2లో

1 నుండి 6 వరకు..

దేశవ్యాప్త ఆందోళనలు

- జయప్రదం చేయాలని : సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్ : నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి, ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 నుండి 6 వరకు జరిగే సిపిఐ దేశవ్యాప్త ఆందో ళన జయప్రదం చేయాలని కడపజిల్లా కార్యదర్శి గాలిచంద్ర పిలుపునిచ్చారు. శు క్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటు తున్నాయి. బియ్యం, పప్పులు, చింత పండు వంటి నిత్యావసర వస్తువులతోపాటు కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని తాకు తున్నాయి. పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఏం కొనేట్టు లేదు. ఏం తినేట్టు లేదు. దీనికితోడు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచింది. పేదల ఆదాయం పెరగకుండా ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజా జీవనం అస్తవ్యస్థంగా మారుతోంది. అధిక ధరల తగ్గింపు హామీలు కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితమ య్యాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ -2లో

మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లాలో మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు. శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమం సందర్భం గా రాయచోటి పట్టణం మాండవ్య ఎకో పార్క్ (నగరవనం) సామాజిక వన అటవీ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ -5లో

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరచాలి అని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 నుండి 6 వరకు సి.పి.ఐ. దేశవ్యాప్త ఆందోళన జయప్రదం చేయాలని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాదు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో కార్యాల వద్ద విలేకరులతో మాట్లాడుతూ రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యం, పప్పులు, చింత పండు వంటి నిత్యావసర వస్తువులతోపాటు కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి అని తెలిపారు. దీనికితోడు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా పెంచింది అని తెలిపారు. ప్రపంచ ఆహార సూచికలో భారతదేశం 129 స్థానంలో వుండడం ప్రమాద ఘంటికలు మ్రోగిస్తోంది అని చెప్పారు. ఇందుకు నిరసనగా సిపిఐ చేపట్టే పోరాటంలో ప్రజలంల దరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాంప్రసాద్, నారాయణ పాల్గొన్నారు.

జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారం

విశాలాంధ్ర - రాజంపేట: జీవరాశి మనుగడకు మొక్కలే ఆధారమని రాజంపేట ఎన్ డి ఏ కూటమి నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం, ఎల్లటూరు శ్రీనివాసరాజు, నాగోతు రమేష్ నాయుడు, పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారం రాజంపేట మండల కేంద్రంలోని అటవీ శాఖ రేంజర్ ఆర్.నారాయణ ఆధ్వర్యం లో మండల పరిధిలోని ఎస్ఆర్ పాలెం వద్ద గల నగరవణంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్ వి రమణ, టిడిపి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ విద్యార్థులకు మొక్కల యొక్క ప్రాముఖ్యతను, చట్టాలను గురించి వివరించారు. అంతకుమునుపు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి వెళ్లారు.ఈ కార్యక్రమంలో భాగంగానే నగరవణంలో మొక్కలు అంటారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

... దేశవ్యాప్త ఆందోళనలు

(మొదటి పేజీ తరువాయి) ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు కేవలం నాసిరకం బియ్యం పంపిణీతో సరిపెట్టేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ కేవలం కార్పొరేట్ గుత్త పెట్టుబడిదారుల అడుగులకు మడుగులొత్తుతూ పాలన సాగిస్తోందే తప్ప ప్రజా జీవన ప్రమాణాల మెరుగుదలకు ఏమాత్రం ప్రయత్నించడం లేదు. ఒకవైపు కొత్త రేషన్కార్డుల మంజూరుకు జనాభా లెక్కలతో ముడి పెడుతూ, మరోపక్క కార్డుదారులు మరోసారి ఆధారాలు చూపి రేషన్ కార్డులు పునరుద్ధరించుకోవాలనే నిబంధనలు పెడుతూ రేషన్కార్డులు కుదించే యోచనలో ప్రభుత్వాలున్నాయి. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్కార్డులు మంజూరు చేయాలనే సుప్రీం కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నాయి. పేదరిక నిర్మూలనతోపాటు ప్రజలకు పౌష్టిక ఆహారం అందించే బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకునేందుకు చూస్తున్నాయన్నారు. పెరిగిన ధరలు జన జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయన్నారు. ఎరిగిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ.) జాతీయ సమితి పిలుపులో భాగంగా 2024 సెప్టెంబర్ 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు మన రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో సి.పి.ఐ. ప్రజాందోళనలను నిర్వహించనుంది. ఈ ఆందోళనలలో యావన్మంది ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య ఎల్ నాగ సుబ్బారెడ్డి వెంకట శివ వీరశేఖర్ చంద్రశేఖర్ సుబ్బారాయుడు సుబ్బారెడ్డి వేణుగోపాల్ బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

..కౌన్సెలింగ్ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి) రీజినల్ డైరెక్టర్ వై.డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మొదటగా గ్రీవెన్సిస్ కి ప్రాధాన్యత ఇచ్చి కౌన్సెలింగ్ మొదలు పెట్టారు. ప్రభుత్వ ఆదేశాలు మరియు ఉద్యోగుల సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించినట్లు తెలిపారు.ఈ కౌన్సెలింగ్ లో ఎలాంటి ఆరోపణలకు తావులేకుండా సమర్థవంతంగా కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ భక్త వత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్ గోపాల్ రెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ వై. అతావుల్లా,బత్తినయ్య,వనిష పాల్గొన్నారు.

ఆఫీస్ సూపరింటెండెంట్లు ఉద్యోగాలకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర -కడప : జోన్-4 పరిధిలో ఆఫీస్ సూప రింటెండెంట్లు ఉద్యోగాలకు శుక్రవారం కౌన్సిలింగ్ జరిగిందని ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసులు తెలిపారు. వారు విశాలాంధ్రతో మాట్లాడుతూ కడప నగరంలోని పాత రిమ్స్ నందు 10 మంది సీనియర్ అసిస్టెంట్ల నుంచి కౌన్సెలింగ్ లో పాల్గొని ఆఫీస్ సూపరింటెండెంట్లు గా పదోన్నతి పొందారన్నారు. కౌన్సెలింగ్ లో పాల్గొని ఆర్డర్ కాపీలు తీసుకొన్నారు. ఈ కౌన్సెలింగ్ లో వివిధ క్యాటగిరీలకు రోస్టర్ ప్రకారం శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించి ఆర్డర్ కాపిలిచ్చారన్నారు.రీజనల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసులు మొదటగా గ్రీవెన్సిస్ కి ప్రాధాన్యత ఇచ్చి కౌన్సెలింగ్ మొదలు పెట్టారు. ఈ కౌన్సెలింగ్ లో ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా సమర్థవం తం గా కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ రీజినల్ పరిధి లో కడప, అన్నమయ్య, కర్నూలు ,చిత్తూరు, తిరుపతి, నంద్యాల, అనంత పురం, సత్యసాయి జిల్లాల పరిధిలో కౌన్సెలింగ్ నిర్వ హించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం,ఆఫీస్ సూపరింటెండెంట్ ,వెంకట సుబ్బమ్మ, సీనియర్ అసిస్టెంట్లు, వనిష, రవికుమార్, ఆర్డీ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

విశాలాంధ్ర-వేముల : వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సిద్దండ్డెపల్లె లో ఫ్రైడే-డ్రైడే సందర్భంగా ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి మూడు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయడం జరుగుతుంది అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో యమ్.ఎల్.హెచ్.పి. ప్రసన్న ఆరోగ్య కార్యకర్తలు జ్యోతి, శ్రీనివాసులు ఆశా కార్యకర్త రమణమ్మ పాల్గొన్నారు.

దర్గా మాతాజీ 20వ ఆరాధన మహోత్సవాలు

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని నీలకంఠరావు పేట సమీపంలో ఉండు దర్బార్ నగర్ లో వెలసిన శ్రీ సద్గురు దర్గా మాతాజీ గంగిశెట్టి రంగనాయకమ్మ 20 వ మహోత్సవము శుక్రవారం. బెంగళూరు చెందిన పేద పండితులచే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు. శ్రీ సద్గురు దర్గా స్వామీజీ కమిటీ సభ్యులు సత్యం స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ శ్రీ సద్గురు మాతాజీ 20వ ఆరాధన మహోత్సవము రెండు రోజులపాటు శుక్ర. శని. రోజుల్లో జరుగుతాయని ఆయన తెలిపారు. ఉదయము శ్రీ సమర్థ సద్గురు దర్గా స్వామీజీ. శ్రీ సమర్థ సద్గురు దర్గా మాతాజీ సమాధి మందిరం వద్ద వచ్చిన భక్తులు ప్రార్థనలు చేశారు. అనంతరం గురుపూజ. గంగపూజ. మాతృక పూజ. నవగ్రహ పూజ. రక్షబంధన. కలశ స్థాపన నిర్వహించారు. కార్యక్రమాలు ఏకాదశి వారు రుద్రాభి. షేక భక్తులు అందరి చేత జరిపించారు. తదుపరి మంగళ హారతి తీర్థప్రసాదాలు వినియోగించారు. సాయంత్రం 6 గంట లకు లలితా సహస్రనామ పూజ. ఉయ్యాల ఉత్సవాలు మంగళ హారతి తీర్థప్రసాదాలు వినియోగించారు. కార్యక్రమా నికి బెంగళూరు నుంచి వేద పండితులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా స్వామి భక్తులు పాల్గొన్నారు.

గండికోటకు జలకళ

(మొదటి పేజీ తరువాయి) నీటి ప్రవాహంను ఆస్వాదిస్తున్నారు. గత 4సంవత్సరాల క్రితం ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో 26.85టీఎంసీ నీరు నిల్వ చేయడం జరిగింది. గత సంవత్సరం వర్షం తక్కువ గా నమోదు కావడంతో పాటు ప్రాజెక్టులోని నీరు త్రాగు, సాగు అవసరాలకు పం పడంతో నీటి నిల్వ కనిష్టస్థాయికి చేరింది. ఈ ఏడాది లో ఎగువన వర్షాలు అధికంగా కురవడంతో ప్రాజెక్టులోకి నీరు చేరుతుంది. ప్రాజెక్ట్ లో నీరు పూర్తిగా తగ్గడంతో ముంపు గ్రామాల రైతులు కొందరు తమ పొలాల్లో పంటలు వేశారు. అక్టోబర్-నవంబర్ నెలలో వర్షాలు అధికంగా ఉండటం సహజం. ఆ సమయంలో ప్రాజెక్టులోకి నీరు వస్తుందనుకొని పంటలు వేశారు. తీరా పంటలు చేతికి వచ్చే సరికి పచ్చని పొలాలు నీటి పాల వ్వడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫర్లు గతం లో నీట మునగడంతో అవన్నీ పాడైపోవడం తో మళ్లీ లక్షలాది రూపాయ లు ఖర్చు చేసి వాటిని ఏర్పాటుచేసు కున్నారు. ఇప్పుడు అన్ని నీటిలో మునగడంతో వారు లబోదిబోమని బోరున విలపిస్తున్నారు.

కడప సిసిఎస్ సిఐ-1 గా సి.భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -కడప : కడప సీసీఎస్ సీఐ-1గా సి. భాస్కర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. సాధారణ బదిలీపై సిసిఎస్-1సిఐగా వచ్చారు. ఈయన జిల్లాలోని పలు స్టేషన్లలో సిఐగా పని చేశారు.

... ఫార్మసీల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి) బహిరంగ సత్యమే. పేరిట అనుమతులు తీసుకుని దుకాణాలు నడిపిస్తున్నారు. అద్దె సర్టిఫికెట్లతో ఫార్మసీ దందా నిర్వహిస్తూ లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు. ప్రస్తుతం ఔషధ దుకాణాల్లో ఎలాంటి నిబంధనలు పాటించడం లేదన్నది

అద్దెకు ఫార్మసీ సర్టిఫికెట్లు....!: మెడికల్ దుకాణాల్లో నిత్యం అక్రమాల పరంపర కొనసాగుతుంది. జిల్లా లో నిర్వహిస్తున్న దుకాణాల్లో అధిక శాతం సర్టిఫికెట్లు లేకుండానే సాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. షాపును అనుమతి తీసుకునే సమయంలో ఎవరో ఒకరి నుంచి సర్టిఫికెట్ అద్దెకు తీసుకుంటున్నారు. దుకాణదారు లు వారికి నెల నెల డబ్బులు చెల్లిస్తూ వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నారు. మెడికల్ షాప్ నిర్వహించాలంటే బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, డి ఫార్మసీ లాంటి విద్యార్హతలు అవసరం. జిల్లాలో అనేక మెడికల్ దుకాణాలు సర్టిఫికెట్లు లేకుండానే నడుస్తున్నాయి. పదో తరగతి ఇంటర్ చదివి అరకొర మందుల పేర్లు చదవడం వచ్చినవారు, మెడికల్ డిస్ట్రిబ్యూటర్లో పనిచేసిన అనుభవం ఉన్నవారు కూడా మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారు. మెడికల్ షాప్ ఏర్పాటు చేయాలనుకున్నవారు తొలుత ఫార్మసీ సర్టిఫికెట్లు ఉన్న వారిని సంప్రదిస్తున్నారు. ఆ సర్టిఫికెట్లతో వారి పేర్లు పై మెడికల్ షాపును అనుమతి పొందుతున్నారు. అనుమతి అందిన అనంతరం సర్టిఫికెట్లో పేర్లున్న ఉన్న వ్యక్తులు దుకాణాల్లో కనిపించిన పరిస్థితి జిల్లాలో ఉంది. గుడ్ విల్ కింద కొంత నగదు అప్పగించడంతో పాటు ప్రతి నెల అద్దె రూపంలో సదరు వ్యక్తులకు వ్యాపారాన్ని బట్టి 30 వేల నుంచి 50 వేల వరకు అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదంతా బహిరంగ రహస్యమే అయినా అధికారులు పట్టించు కోకపోవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరైనా వైద్యశాఖ అధికారులు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించేందుకు ముందడుగు వేస్తే దందా నిర్వహించే సదరు దుకాణాల యజమానులు ఒకే తాటిపైకి వచ్చి అధికారులకు మామూళ్ల మందులు వేసి పంపిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

నిర్వహణ సాగాల్సిందిలా...!: గతంలో మెడి కల్ షాప్ ఏర్పాటు చేయాలంటే ఔషధ నియంత్రణ అధికారి కార్యాలయంకు వెళ్లి దరఖాస్తు చేయాల్సి ఉండేది. అనంతరం అధికారులు పరిశీలించి మందుల దుకాణం ఏర్పాటుకు అనుమతులు జారీ చేసేవారు. అలాంటి మూస పద్ధతికి స్వస్తి చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం అసలైన విధానాన్ని ప్రవేశపెట్టింది. లైసెన్సులు రెన్యువల్ కూడా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే అధికారులు వచ్చి అనుమతులు జారీ చేస్తారు. జీఎస్టీ కూడా సులభతరం అవుతుంది ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు కూడా వసూలు చేయడం సులభం అవుతుంది ఔషధ నియంత్రణ అధికారులు దాడులు నిర్వహిం చిన సమయంలో రోగులకు అవసరమయ్యే మందులు కొనుగోలు ఉన్నాయా లేదా అన్న పూర్తి సమాచారం ఆన్లైన్లో నమోదు అవుతుంది. అంతేకాదు దాడుల్లో గుర్తింపు లేని మందులను పట్టుకునే వీలుంటుంది, కాగా ప్రస్తుతం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న నేరుగా వెళ్లి అధికారులను కలవాల్సిన పరిస్థితులే ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు అధికారుల తనిఖీలు కూడా జిల్లాలో నామాత్రంగానే సాగుతున్న అన్న విమర్శలు లేకపోలేదు.

ఒకవేళ ఎప్పుడైనా అధికా రులు తనిఖీలు చేస్తే వారు తనిఖీల సమాచారం ముందుగానే బయటకు లీక్ అవుతుంది. దీంతో అప్పటికప్పుడు ఫార్మసీ అర్హత కలిగిన వ్యక్తులుఫార్మసీలో దర్శనమిస్తుంటారు. లేదంటే దుకాణం బంద్ చేసి ఇంటికి వెళ్లి పోతారు, కాగా ఫార్మసిస్టులు ఉన్న దుకాణాలను తనిఖీ చేసి అధికారులు అంతా సవ్యంగా ఉందంటూ క్లీన్ షిట్ ఇస్తున్నారని విమర్శలు కొలేక పోలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పం దించి జిల్లాలోని మందుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించడంతోపాటు ఆయా తనిఖీలను నిరంతరం కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికలకు మా కార్లు వాడుకుని డబ్బు ఇవ్వలేదు

విశాలాంధ్ర-మదనపల్లె: ఎన్నికలకు మా కార్లు వాడుకుని డబ్బు ఇవ్వలేదు శుక్రవారం మదనపల్లె టౌన్ బ్యాంక్ సర్కిల్ వద్ద మదనపల్లెలో కార్ల యూనియన్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ 2024 ఎన్నికల్లో కార్లు, జీపులు, సుమోలను ఎన్నికల విధులకు అధికారులు అద్దెకు తీసుకున్నారని, ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ డబ్బుకు సంబంధించిన బిల్లులు మంజూరు చేయలేదని అన్నారు. తంబళ్లపల్లి, మదనపల్లి నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల విధులకు వినియోగించుకున్న తమ వాహనాల బిల్లు రూ.18 లక్షలు పెండింగ్ ఉందన్నారు. ఈరోజు రేపు అంటూ నెలల తరబడి బిల్లులు మంజూరు చేయకుండా తమ మనోభావాలు దెబ్బ తీనేలా వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సంక్షేమ ఫలాల సాధనకు కృషి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నేటికీ కుల వృత్తినే నమ్ముకొని సమాజంలో జీవిస్తు అనేక అసమానతల కు రుగ్మతలకు, అంటరాని తనానికి కొనసాగుతున్న కాలంలో అందరినీ సమానంగా చూస్తూ పౌష్టికాహారం అందించడంలో బడుగు బలహీన వర్గాలు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకదారుల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు డి. ఎం.ఓబులేసు యాదవ్, నేతలు బుర్రి రెడ్డయ్య,తెల్లదార్ల విజయ్ కుమార్ యాదవ్, త్రివిక్రమ్,యాదవ సంఘం నేతలు గంగా దేవి గంగయ్య,కోప్పులి శివ యాదవ్ తెలిపారు. కడప ప్రెస్ క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకదారుల సమాఖ్య రాష్ట్ర ఆవిర్భావ సభ డి. ఎం. ఓబులేసు యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలు గొర్రె మేక మూగజీవులే తమ పిల్లలుగా భావించి వాటికి కాపరులు తండ్రి పాత్ర పోషిస్తున్నారని అలాంటి వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహాయ సహకారాలు అవసరం ఎంతైనా ఉందన్నారు అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందకుండా దళారీలు దోచుకుంటున్నారని విమర్శించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీ లోన్లపై అవగాహన లబ్దిదారులకు రుణాలుఇవ్వాలని, 50 సంవత్సరాలు వయసున్న కాపర్లకు పెన్షన్ 5000 ఇవ్వాలని, గుర్తింపు కార్డులుఇవ్వాలని,ప్రమాదవశాత్తు మరణించిన కాపర్లకు 10 లక్షలు చెల్లించాలని తదితర అంశాలపైన రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలను చైతన్యం చేయడమే లక్ష్యంగా జెండా అజెండాతో ముందుకు వెళ్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి, అయ్యవారయ్య, నాగ మల్లయ్య, పార్ల శ్రీనివాసులు, ఉక్కాయ పల్లి శ్రీనివాసులు, కిరణ్, శరత్, నాగార్జున, రాజన్న, మల్లికార్జున, పుల్లయ్య, బాలకృష్ణ, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

శిరిగిరెడ్డి వారి ఇంట నిశ్చితార్థ వేడుక

- హాజరైన ప్రముఖులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని వైకోడూరు గ్రామ మాజీ సర్పంచ్ శిరిగిరెడ్డి శివారెడ్డి కుమార్తె శ్రీవాణి నిశ్చితార్థ వేడుక శుక్రవారం స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగింది. శివారెడ్డి ఓ దఫా, ఆయన సతీమణి దివంగత సునంద ఓ పర్యాయం గ్రామానికి సర్పంచ్‌గా పనిచేసిన నేపథ్యం, శివారెడ్డి కుటుంబీకులు ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో కొనసాగుతుండడంతో నిశ్చితార్థ వేడుకకు రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో హాజరై కాబోవు దంపతులైన శ్రీవాణి, శరత్ కుమార్‌రెడ్డిలను ఆశీర్వదించారు. ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డితో పాటు ఈ ప్రాంత వ్యాపార, వాణిజ్య వేత్తలు, ప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరై విందు భోజనం ఆరగించారు.

ఎర్రకుంట కాపాడాలంటూ రైతులు నిరసన

విశాలాంధ్ర -రామసముద్రం: మండలంలోని మినికి పంచాయతీ గ్రామ రైతులు మాలేనత్తం పంచాయతీలోని మూగ ఎర్ర పల్లి గ్రామ రైతులు శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎర్రకుంట కాపాడాలంటూ నిరసన వ్యక్తం చేశారు. తాసిల్దార్ నిర్మలా దేవికి ఎర్రగుంట చెరువు ఆక్రమణ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రెండు రెవెన్యూ గ్రామాల రైతులు సర్వేనెంబర్ 221/8 నందు 5. 20 సెంట్లు ఉండేదని సదురు కుంట కింద ఆయకట్టు ఐదు ఎకరాల సాగులో ఉన్నదని తెలిపారు. తమ గ్రామానికి చెందిన .రెడ్డెప్పరెడ్డి నకిలీ రికార్డులతో రెవిన్యూ అధికారులను తప్పుదారి పట్టించి అతని భార్య రత్నమ్మ పేరుపై సదురు ఎర్రగుంట చెరువుకు నకిలీ పట్టా సృష్టించడం జరిగిందని తెలిపారు. రెవిన్యూ అధికారులు రెండు గ్రామాల రైతుల విజ్ఞప్తితో ఎర్రగుంటను క్షేత్రస్థాయిలో రెవెన్యూ లెక్కల ప్రకారం సర్వే చేసి ఎర్రగుంట కింద సాగు చేస్తున్న రైతులకు న్యాయం చేయాలని కోరారు. తహసిల్దార్ నిర్మలాదేవి పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో భూ సర్వే చేసి తగు చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు కార్యక్రమంలో రైతులు శ్రీరాములు రెడ్డి వెంకటరెడ్డి కృష్ణారెడ్డి రెడ్డప్ప వెంకటరమణ రెడ్డప్ప రమణ పాల్గొన్నారు.

1 నుండి బిజెపి సభ్యత్వం ప్రారంభం

విశాలాంధ్ర -రాజంపేట: సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారం రాజంపేట లోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సెప్టెంబర్ ఒకటో తారీకు నుండి బిజెపి సభ్యత్వం ప్రారంభమవుతుందని, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా మొదటి సభ్యత్వం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఇచ్చి సభ్యత్వం ప్రారంభమవుతుందని అనంతరం దేశంలో ఉన్న అందరూ కార్యకర్తలు సభ్యత్వం ప్రారంభించాలన్నారు.సభ్యత్వానికి మొబైల్ ఫోన్లో నుంచి 8800002024 అనే నెంబర్కు మిస్డ్ కాల్ ఇస్తే దానికి ఒక లింక్ వస్తుందని ఆ లింకు ద్వారా మన పూర్తి వివరాలు తెలియజేయాలని చెప్పారు. జాతీయవాదాన్ని సిద్ధాంతంగా, దేశ రక్షణను లక్ష్యంగా భావించి ముందడుగు వేస్తున్న భారతీయ జనతా పార్టీ తలపెట్టిన 2024 సభ్యత్వ నమోదు మహాయజ్ఞంలో చేరి వికసిత భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. .ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టిన వికసిత భారత్-వికసిత్ ఆంధ్రప్రదేశ్ మద్దతు కోసం బిజెపి సభ్యులుగా నమోదుచేసుకోవాలన్నారు. 2014 19 లో 18 కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని, 2024 లో అంతకుమించి సభ్యత్వం నమోదు చేసి మరొకసారి ప్రపంచ రికార్డు బద్దలు కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ,జీకే నాగరాజు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.సూర్యచంద్ర, బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్,బిజెపి నాయకులు పుల్లయ్య,సి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో కంటి పరీక్షలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్ లో నందు కంటి పరీక్ష లను నిర్వహించినారు. ఈ కార్యక్రమం కు మదనపల్లె లోని డాక్టర్ అగ్రవాల్ కంటి వైద్య హాస్పిటల్ సిబ్బంది వారు కళాశాల లోని అధ్యాపకులకు మరి యు విద్యార్థులకు ఈ పరీక్షలను నిర్వహించినారు అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ మనం ఏ పని చేయాలన్నా మన కళ్ళు ఆరోగ్యంగా ఉండాలి. కంప్యూటర్ల ముందు గంటల కొద్దీ కూర్చుని ఉద్యోగాలు చేసే వారికే కంటి సమస్యలు వస్తుంటాయని చాలామంది భావిస్తారు. అయితే కాలుష్యం, ఆహారపు అలవాట్లు, ఇతర అనారోగ్యాలు కూడా కంటి ఆరోగ్యంపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతాయని ఆయన అన్నారు. ఏడాదికి ఒకసారి కచ్చితంగా కంటి ఆరోగ్యం ఎలా ఉందో చెక్ చేయించుకోవాలని, కానీ మనలో చాలా మందికి అసలు ఆ ధ్యాసే ఉండదని అన్నారు. పెద్ద వ్యాధులు బాగా ముదిరితే తప్ప బయటకు తెలియవు. అయితే పరీక్షల ద్వారా ముందుగానే వీటిని గుర్తిస్తే చెక్ పెట్టే అవకాశం ఉంటుంది. అం దుకే ఆరోగ్యవంతమైన కళ్ల కోసం రెగ్యులర్ చెకప్ అవసరం అని అన్నారు. పాలకూర, డ్రై ఫ్రూట్స్, నారింజ, చిలగడదుంప, పొద్దుతిరుగుడు విత్తనాలు, క్యారెట్ రసం వంటి ఆహారాల ద్వారా మన కంటికి సంబంధించిన అనేక రకాల వ్యాధులను నయం చేయడంలో సహాయపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అగ్రవాల్ కంటి వైద్య హాస్పిటల్ డాక్టర్ యెన్. వంశీధర్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ ఇమ్మానుయేల్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, యెన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పరుగులు పెట్టిస్తాం

విశాలాంధ్ర -రామసముద్రం : అభివృద్ధి పరుగులు పెట్టిస్తామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారివిజయ్ కుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి చిన్ను తెలిపారు. శుక్రవారం స్థానిక మసీదు సమీపంలో మురుగునీటి కాలువ లో రాళ్లు పిచ్చి మొక్కలు జెసిబితో తొలగింప చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాంటివని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. నూతనంగా మురుగునీటి కాలువ నిర్మించేందుకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మదనపల్లి ఎమ్మెల్యే అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తారని చెప్పారు .కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల చైర్మన్ బాలాజీ నారాయణస్వామి బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి స్వచ్ఛ నీరు

- అదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

:కేంద్ర కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అలాగే శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించిందని కేంద్ర బృందం ఉత్తరప్రదేశ్ రిటైర్డ్ ఇంజనీర్ రామ్‌సేన్ నాగీ, తెలంగాణా రిటైర్డ్ పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావులు అన్నారు. శుక్రవారం మండలంలోని గుర్రంపాడు, చెన్నూరు గ్రామ పంచాయతీలలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా చెన్నూరు మండలంలో పర్యటించడం జరిగిందన్నారు. ముఖ్యంగా త్రాగునీరు, శానిటేషన్‌ను పరిశీలించడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఉండాలని అలాగే వారి ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మరుగుదొడ్లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని, డ్రైనేజీలు లేనిచోట డ్రైనేజీలను ఏర్పాటు చేయాలని అన్నారు. మండలంలో శానిటేషన్‌లో కానీ త్రాగునీరు అందించడంలో గానీ సక్రమంగా పనులు చేపడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ మురళీ, ఏఈ వినోద్‌కుమార్‌రెడ్డి, ఈఓపీ ఆర్‌డీ సురేష్‌బాబు, సర్పంచ్ కల్యాణ్, కేంద్ర కమిటీ సభ్యులు, గ్రామ పెద్ద జీవన్ భాస్కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

అమ్మవారికి శ్రావణమాస పట్టుచీర, సారె

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో శ్రీ గోవింద మాంబ అమ్మవారికి శ్రీ బ్రహ్మని సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలు శ్రావణమాస శుక్రవారం పట్టుచీర చీరే తీసుకుని ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి స్థానిక తెలుగుదేశం నాయకులు ఎస్ఆర్ శ్రీనివాస్ రెడ్డి పోలిరెడ్డి స్థానిక విశ్రాంతి ఉపాధ్యాయులు తో కలిసి పార్క్ లోఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద పూజలు నిర్వహించి ర్యాలీగా కోలాటం భజనలు చేసుకుంటూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శించుకుని అక్కడ శ్రీ గోవింద మాంబ అమ్మవారికి మహిళలు తీసుకొచ్చిన చీరే గాజులు పసుపు కుంకుమ సారె అమ్మవారి పాదాల వద్ద ఉంచారు. అనంతరం శ్రీ ఈశ్వరి దేవి మఠం లోని శ్రీ జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారికి శ్రావణమాస శుక్రవారం పట్టుచీర పసుపు కుంకుమలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సి వి సుబ్బారెడ్డి చెన్నారెడ్డి నారాయణరెడ్డి నాగిరెడ్డి ఉన్నారు.

తెలుగు స్కాలర్ నాగరాజు వైవీయూ డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వ విద్యాలయం తెలుగుశాఖా పరిశోధకులు కురువ నాగరాజు కు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. వైవీయూ తెలుగుశాఖ విభాగాధిపతి, ఆచార్య జి.పార్వతి పర్యవేక్షణలో "రెండు దశాబ్దాల రాయలసీమ కథలు - విద్యావ్యవస్థ ప్రతిఫలనం (1991 నుండి 2010 వరకు)" అనే అంశంపై ఈయన చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వైవీయూ పరీక్షల నిర్వహణాధికారి ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి తెలిపారు. కర్నూలు జిల్లా ఆలూరు మండలం హారేబీడు గ్రామానికి చెందిన కురువ నీలమ్మ, పులికొండప్ప కుమారుడు కె. నాగరాజు పేద కుటుంబంలో జన్మించి, యూజీసి జెఆర్ఎఫ్ ద్వారా పీహెచ్ డీ ప్రవేశం పొందారు. ఈయన రాసిన 8 పరిశోధన పత్రాలు ప్రముఖ జర్నల్స్ లోపబ్లిష్ అయ్యాయి. నాగరాజుకు కు డాక్టరేట్ రావడంపై విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి,ప్రధానాచార్యులు ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి, ఉప ప్రధానాచార్యులు ఆచార్య పద్మ, పలువురు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు శాఖ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పరిశోధకులు ఆయనను అభినందించారు.

మా డివిజన్ ప్రజల రుణం తీర్చుకుంటా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నాపై నమ్మకం ఉంచిన నా ప్రజల సమస్యలు ఎప్పటి కప్పుడు నా వంతు కృషితో పూర్తి చేస్తున్నానని 34 వ డివిజన్ ఇంచార్జ్ అలీ అక్బర్ శుక్రవారం డివిజన్ లో కాలువలను పరిశీలించామని తెలిపారు. వర్షం కురుస్తోంది అందువలన 34వ డివిజన్ పరిధిలో మొత్తం కాలువలు పరిశీలించి సమస్యలు ఉన్న చోట వెంటనే అక్కడ ఉన్నా అడ్డం చెత్త మరియు చెట్లు ముక్కలు తొలగించడం జరిగిందన్నారు. మా డివిజన్ పరిధిలో ఎక్కడ చిన్నచిన్న సమస్యలు వచ్చిన వెంటనే సాధ్యమైనంత వరకు వాటిని పూర్తి చేస్తున్నానని తెలిపా రు. లేదా కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా ముందుకెలుతున్నామని తెలిపారు.

పల్లె సిగలో ప్రగతి మల్లె!

- మొత్తం గ్రామ పంచాయతీలు 17
- మంజూరైన ఆర్థిక సంఘం నిధులు రూ.38.82లక్షలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఒకప్పుడు పంచాయతీ ప్రెసిడెంట్ అంటే పల్లెల్లో ఉండే గౌరవం అంతాఇంతా కాదు. వైకాపా ప్రభుత్వ పుణ్యమా అని పంచాయతీ సర్పంచ్లమని చెప్పుకోవడానికి కూడా సిగ్గుపడే రోజులు గత ఐదేళ్లలో కొనసాగాయి. పంచాయతీల ఖాతాలో చిల్లి గవ్వ లేకుండా చేసి పూచికపుల్ల విలువ చేసే పని కూడా గ్రామాల్లో చేయలేని దుస్థితికి దిగజార్చారు. కూటమి ప్రభుత్వం పూర్వవైభవాన్ని తీసుకొచ్చేలా పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేసింది. కొన ఊపిరితో ఉన్న పల్లెపాలనకు కొత్త ఊపిరి పోస్తూ జవజీవాలు కల్పించింది. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పంచాయతీలకు నిధులు కేటాయించడాన్ని ఎర్రగుంట్ల మండలంలోని పాలకవర్గాలు స్వాగతిస్తున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు నిధులు అందనున్నాయి. ఆర్థిక సంఘం నిధులు రూ.38,82,956 మంజూరయ్యాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ నిధులకు కోతలు పడేవి. విద్యుత్ బిల్లుల పేరుతో కోట్లాది రూపాయలు గత ప్రభుత్వం అడ్డదిడ్డంగా వాడేసిం ది. తెదేపా కూటమి ప్రభుత్వం వచ్చాక నిధులను సంపూర్ణంగా ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు చేపట్టింది. ఈ నిధులను అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, వీధి దీపాల కొనుగోలుకు వినియోగించవచ్చు. ఎంతో మంది సర్పంచ్లు అప్పు చేసి తాగునీటి పథకాలను నిర్వహిస్తున్నారు. అలాంటి వారికి నిధులు ఎంతో ఉపశమనం కల్పిస్తాయి. వారం రోజుల్లో పంచాయతీల ఖాతాలకు జమఅవుతాయని అధికారులు చెబుతున్నారు. మండలంలోని చిలమకూరు గ్రామ పంచాయతీకి రూ.6,91,693, చిన్నదండ్లూరుకు రూ.1,89,277, చిర్రాజుపల్లె రూ.2,40,338, హనుమన గుత్తి రూ.2,47,622, ఇల్లూరు రూ.1,05,669, కదిరి వారిపల్లె రూ.1,04,511, కలమల్ల రూ.6,95,677, కోడూరు రూ.1,13,142, మాలేపాడు రూ.2,01,553, నిడిజువ్వి రూ.1,37,777, పి.వెంకటాపురం రూ.50,740, పెద్దనపాడు రూ.1,13,401, పోట్లదుర్తి రూ.5,00,576, సున్నపురాళ్లపల్లె రూ.95,709, తిప్పలూరు రూ.1,79,432, తుమ్మలపల్లె రూ.1,43,636, వలసపల్లె రూ.72,203 వంతున ఆర్థిక సంఘం నిధులు జమకానున్నాయి.

పురపాలికలకు ఆర్థిక సంఘం నిధులు !

- యర్రగుంట్లకు రూ.1.5కోట్లు
- జమ్మలమడుగుకు రూ.1.63కోట్లు
- నగర పంచాయతీల్లో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలికలకు కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసింది. ఆ మేరకు ఎర్రగుంట్ల నగర పంచాయతీకి రూ.1,05, 55,000 జమ్మలమడుగుకు రూ.1,63,87, 000 నిధుల కేటాయింపు జరిగింది. ఇందు లో ఎర్రగుంట్ల నగర పంచాయతీలో టైడ్ గ్రాం టు కింద రూ.63,33,000 అన్టైడ్ గ్రాంటు కింద రూ.42,22,000 జమ్మల మడుగుకు టైడ్ గ్రాంటు రూ.98,32,000 అన్టైడ్ గ్రాంటు కింద రూ.65,55,000 ఖర్చు చేస ుకొనేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇ చ్చింది. టైడ్ గ్రాంటు మొత్తాన్ని నీటి సరఫరా, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ వంటి పనులకు వినియోగించు కునేందుకు, అన్టైడ్ గ్రాంటు నిధులను అభి వృద్ధి పనులతో పాటు ఉన్నతా ధికారుల ఆదేశాలమేరకు విద్యుత్ బిల్లుల చెల్లింపుకు, ఇతరత్రా వాటికి ఖర్చు చేసుకొనే వెసులు బాటు కల్పించారు. మంజూరైన నిధులతో పురపాలికల్లో పలుచోట్ల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి) ఒక సందర్భం సమయాన్నిబట్టి మొక్కలు నాటి, రక్షించాలన్నారు. వన సంరక్షణపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 8 లక్షల మొక్కలను నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని, పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని చెప్పారు. కడప జిల్లా అంతా శ్యామలంగా పచ్చగా ఉండే విధంగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. భావితరాల మనుగడకు పర్యావరణాన్ని రక్షించాలన్నారు. భవిష్యత్తులో వనభోజనాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ మాట్లాడుతూ రాష్ట్రం మొత్తంలో ఈరోజు అమ్మ పేరు పై మొక్కలు నాటడం జరుగుతోందని ఇది ఎంతో సంతోషించ దగ్గ విషయమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పర్యావరణాన్ని కాపాడాలని చెప్పారు.

జమ్మలమడుగు శాసనసభ్యులు చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ 1950 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొక్కలు నాటేది కాదని ముఖ్యంగా రక్షించాలని బాధ్యతగా మొక్కలను కాపాడాలని అన్నారు. మొక్కలను కాపాడితే స్వర్గం, లేకుంటే నరకం అని అన్నారు. కరోనా సమయంలో చెట్ల వల్ల ఎంతో ప్రయోజనం జరిగిందని చెప్పారు. ప్రకృతిని కాపాడితే అది మనలను కాపాడుతుందని అన్నారు. తమ పిల్లలకు పర్యావరణం పై అవగాహన కల్పించాలన్నారు.. మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తల్లి పేరున మొక్కలు నాటడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వన మహోత్సవం వల్ల ఎంతో ప్రయోజనం ఉందని చెప్పారు. చెట్లు మన తల్లిదండ్రులుగా భావించాలని వాటి వల్ల ఫలాలు అందుతాయని చెప్పారు. వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని, పిల్లల పుట్టినరోజు సందర్భంగా, మరి ఏ మంచి కార్యక్రమ సందర్భంగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. చెట్ల వల్ల ఎంతో ఫలితం ఉందని గమనించాలని అన్నారు. కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ వన మహోత్సవం అనేది గొప్ప కార్యక్రమమని, ప్రతి ఒక్కరిలో పర్యావరణం పై అవగాహన కలగాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. చెట్లు లేకుంటే ఎంత నష్టమో తెలుసుకోవాలని తల్లి పేరున చెట్లు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. కడప డిఎఫ్ఓ సందీప్ రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో వనమహోత్సవం 2024 విజయవంతం చేయడం జరుగుతుందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడి భవిష్యత్ తరాల వారికి అందించాలని అన్నారు.

కడప జిల్లాకు ఎంతో గర్వకారణం ఎర్రచందనం లభించడం మని అన్నారు. జిల్లాను పచ్చ తోరణాలతో నింపుతామని నగరాన్ని సుందర నగరవరంగా చేస్తామని చెప్పారు. వైవీయూ విసి కె. కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాలుష్య నివారణకు చెట్లు నాటాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటి సంరక్షించాలని అన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ లోతేటి, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి అథితి సింగ్, శాసనసభ్యులు సి ఆదినారాయణ రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, వై వి యు వైస్ చాన్సిలర్ కృష్ణారెడ్డిలు యోగి వేమన విశ్వవిద్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వల చేసి ప్రార్థన గీతంతో ప్రారంభించారు. చివరిగా వాన సంరక్షణ పై అందరం ఈ హరిత యజ్ఞంలో పాలుపంచుకొందాం... ప్రతి ఇల్లు, ప్రతి ఊరు పచ్చదనంతో సింగారిసద్దాం అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపేష్ రెడ్డి, సుంకర శ్రీనివాస్, లక్ష్మీ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నందన్, వై వి యు రిజిస్టర్ రఘునాథ రెడ్డి, డీఎఫ్ఓ నాగార్జున రెడ్డి, ఫ్లయింగ్ స్క్వాడ్ డీఎఫ్ఓ గురు ప్రసాద్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పరిటాల రవీంద్ర జయంతి

విశాలాంధ్ర - సుండుపల్లె : రాయలసీమ ముద్దుబిడ్డ.. నిను మరువదు ఈ గడ్డ.. ప్రజల కోసమే పుట్టిన పరిటాల రవీంద్ర, రాయలసీమ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. దివంగత మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నేత పరిటాల రవీంద్ర గారి జయంతి సందర్భంగా ఆయన సేవలు స్మరించుకుంటూ.. సుండుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు శివరామ నాయుడు, మేకల. మహబూబ్ బాషా, తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకుడు దప్పేపల్లి. చంద్రమౌళి, రాజంపేట నియోజవర్గ బిజెపి. ఇన్చార్జ్ రామజగదీష్, సుండుపల్లి మండల బీసీ నాయకుడు బెల్లాల. రమణయ్య, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, సుండుపల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు. మాలేపాటి. సురేష్ నాయుడు, సుండుపల్లి మండల ఐటీడీపీ ఎల్విప, రమణ,జనసేన వీర మహిళ రెడ్డిరాణి, సుండుపల్లి మండల తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సుబ్బరాము, సుండుపల్లి బూత్ ఇంచార్జ్. కామిని జనార్ధన, సదాశివరాజు, చిన్న నాయక్, స్కూల్ కమిటీ చైర్మన్ గౌస్, బూడిద పల్లి బూత్ ఇంచార్జ్ రెడ్డప్ప, రాయవరం బూత్ ఇంచార్జ్ ఇస్మాయిల్ పాల్గొనడం జరిగినది.

మొక్కల్ని నాటుదాం... పర్యావరణానికి ఊపిరి పోద్దాం

విశాలాంధ్ర – సుండుపల్లె : రాజంపేట నియోజక వర్గం తెలుగు దేశం పార్టీ అసెంబ్లీ ఇం చార్జ్ సుగ వాసి బాల సుబ్రహ్మణ్యం మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మొక్కల్ని నాటి, పర్యావరణానికి ఊపిరి పోసి, కాలుష్యాన్ని తరిమికొట్టి, మనమందరం ఆరోగ్యంగా జీవిద్దామని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ గౌరవ శ్రీ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు సానిపాయ అటవీ రేంజ్ పరిధిలో సుండుపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రాంగణంలో ఆయన శుక్రవారం ఉదయం మనం–వనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. రావి, వేప, నాగమల్లి, తదితర మొక్కలు నాటి మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ ఏపీలో పచ్చదనం పెంపొందించేందుకు మహాకూటమి ప్రభుత్వం మనం–వనం కార్యాక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు.ప్రతి పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, రోడ్లకు ఇరువైపులా మొక్కల్ని నాటాలని.. వాటిని నాటి వదిలేయకుండా వాటిని పెంచే బాధ్యత కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. పచ్చదనం పెరిగితే రాష్ట్రం ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. కాలుష్య కోరల్లో నుంచి బయటపడొచ్చన్నారు. వృక్షో...రక్షితి రక్షితః అన్నారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, స్కూల్ యాజమాన్యం, మండల అధికారులు,నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సిపిఆర్ ద్వారా గుండె తిరిగి కొట్టుకొనేలా చేయచ్చు

విశాలాంధ్ర – కడప : కడప నగర శివారు లోని స్పిరిట్ కాలేజ్ నందు డాక్టర్. సురేఖ ప్రిన్సిపల్ ,డాక్టర్. రమదేవి సూపరిం టెండెంట్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ మరియు హాస్పిటల్ కడప,మరియు డాక్టర్. సునీల్ చిరువెల్లా , విభాగాధిపతి డిపార్ట్మెంట్ అఫ్ అనేస్తేయాలజీ ఆధ్వర్యం లో డాక్టర్ వరసుబ్రమన్యమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రిజవాన్ 180 మంది విద్యార్థులకు సిఓఎల్ఎస్ (కంప్రెషన్ ఓన్లీ లైఫ్ సపోర్ట్) యొక్క ఆవశ్యకత మరియు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ ఎలాంటి వయసులో వున్న వాళ్ళకైనా ఎప్పుడైన హటాత్తుగా గుండె ఆగిపోయే ప్రమాదం జరగవచ్చని అలాంటి సమయం లో ఎలా స్పందించాలి అని నేర్పించారు.గుండె ఆగిన వారిని 3 నుంచి 5 నిముషాల వ్యవదిలో గుర్తించి వారికి సీపీఆర్ ద్వారా తిరిగి గుండె కొట్టుకునే లా చేయవచ్చు అని వివరించడం జరిగినది. ప్రాక్టికల్ గా మాణిక్విన్ మీద డెమాన్స్ట్రేషన్ చేసి విద్యార్థుల దగ్గర చేపించి నేర్పించడం జరిగినది. ఇందులో విద్యార్థులతో పాటు స్పిరిట్స్ కాలేజీ ప్రిన్సిపల్ రవీంద్ర రెడ్డి, ఇనిస్టిట్యూషనల్ హెడ్ శ్రీకాంత్ రెడ్డి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర– గాలివీడు: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎంపిడిఓ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని గోరాన్ చెరువు గ్రామంలో వనమోత్సవం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్రీడా,రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి రాహుల్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఓ హరిప్రసాద్,రామచంద్ర,ఈసీ బాలాజీ,పంచాయతీ కార్యదర్శి సరోజమ్మ, పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాల్లో అన్ని విభాగాలు పనిచేయాలి : కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గణేష్ ఉత్సవాల్లో నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పబ్లిక్ హెల్త్ వి బాగా అధికారులు, రెవెన్యూ విభాగం అందరూ కలిసి పనిచేయాలని కమిషనర్ వై ఓ నందన్ అన్నారు శుక్రవారం. నగరపాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అధికారులు మరియు నగరపాలక సిబ్బంది తో కలిసి సమావేశ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అన్ని విభాగ అధికారులు సమన్వయంతో పనిచేసి గణేష్ వాళ్లలో ఎటువంటి పొరపాట్లు లేకుండా ఉత్సవాలు విజయవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. నగరపాలక సంస్థ నందు గణేష్ ఉత్సవాల నిర్వహణపై టౌన్ ప్లానింగ్ విభాగం నుండి గణేష్ విగ్రహాలను ఎక్కడెక్కడ ప్రతిష్టిస్తున్నారు వాటి యొక్క వివరాలు ఉండేలా చూసుకోవాల్సిందిగా తెలిపారు, మున్సిపల్ కార్పొరేషన్ నిబంధన ప్రకారము గణేష్ విగ్రహాలు పెట్టుకునేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. గణేష్ ఉత్సవాలకు రెండు రోజులు ముందుగానే శానిటేషన్ విభాగ అధికారులు వారికి కేటాయించిన ప్రాంతాలు అంతయు కూడా శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఎక్కడైనను అన్నదానం లేదా ప్రసాద వ్యర్థాలను డబ్బుల ద్వారా కార్పొరేషన్ పారిశుధ్య సిబ్బందికి అందజేయ విధముగా అవగాహన కల్పించాలని సానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. గణేష్ విగ్రహాలు పెండాల్స్ ఉన్న ప్రాంతాలంతా కూడా ఫాగింగ్ మరియు బ్లీచింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ సిబ్బం దికి తెలిపారు. ముఖ్యంగా దేవుని కడప చెరువు మరి యు కేసీ కెనాల్ వద్ద తగిన ప్రణాళికలను తీసుకోవా ల్సినదిగా అధికారులకు ఆదేశించారు. నిమజ్జనం మార్గంలో కరెంటు తీగలు కేబుల్ వైర్లు అడ్డు రాకుండా ముందుగానే 3, 5, 7, 11 వ రోజుల నాడు చర్యలు తీసుకోవాల్సినదిగా సంబంధిత టౌన్ ప్లానింగ్ మరియు ఇంజనీర్ విభాగా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కే రాకేష్ చంద్రం , డిప్యూటీ కమిషనర్ పి శ్రీనివాస్ రావు , సిటీ ప్లానర్ సూరజ్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి , మేనేజర్ వెంకటరామిరెడ్డి , సూపరిడెంట్ రాజశేఖర్ నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

అభినవ దాన కర్ణుడు పాల కొండు రాజశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర –అట్లూరు: అట్లూరు మండలం కుంభగిరి గ్రామ పంచాయతీ ఎస్ వెంకటాపురం దళిత కాలనీల లోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు ఏ కష్టం వచ్చినా, ఏమి జరిగినా ఆపద్బాంధ వుడిగా ఆదుకుంటూ ఆపన్న హస్తమిస్తూ మరో కలియుగ దానకర్ణుడుగా పేరు తెచ్చుకున్నారని ఎన్నారై తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకుడు పాల కొండు రాజశేఖర్ రెడ్డిఅని ఎస్ వెంకటాపురం గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తితే గురువారం ఎస్ వెంకటాపురం, ఉప్పుటూరు కాలనీకి చెందిన కోట నరసయ్య కుమారుడు వరుడు కోట నరేష్, వధువు లక్ష్మీ ప్రసన్నల వివాహ మహోత్సవం సందర్భంగా రాజశేఖర్ రెడ్డి సతీమణి తాళిబొట్టు, చీర సాంగాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు.పాల కొండు.రాజశేఖర్ రెడ్డి చిన్నతనంలోనే విదేశాలకు వెళ్లి కష్టపడి తన స్వయం శక్తితో ,స్వయంకృషితో డబ్బు సంపాదించి తన పుట్టిన స్వగ్రామానికి కాస్తోకుస్తూ మేలు చేయాలనే ఉద్దేశంతో కుంభగిరి పంచాయతీలోని ఎస్ వెంకటాపురం దళిత కాలనీ లోకార్యకర్త లు అనారోగ్యానికి గురైన కుటుంబానికి ఉచితంగా పదివేల రూపాయలు, ఎవరైనా పెళ్లిళ్లు చేసుకుంటే వారికి తాళిబొట్టు, చీర, జాకెట్టు ,గాజులు, పసుపు ,కుంకుమ ఏర్పాటు చేస్తున్నారు. ఎవరైనా కాలనీలలో అకాల మరణం చెందితే దహన సంస్కారాల కోసం పది వేల రూపాయల ఉచితంగా ఇస్తూ వారి కుటుంబాలను ఆదుకుంటున్నారు. అలాగే కుంభగిరి గ్రామ పంచాయతీలో ఏ కాలనీ లో నైనా ఆలయాల నిర్మాణాల కోసం రెండు లక్షలు రూపాయలు వరకు ఇస్తూ ఆ గ్రామాలలో ఆధ్యాత్మిక చింతనలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తులను మండలంలోని కొందరు స్ఫూర్తిగా తీసుకొని వారి వారి గ్రామాలలోని కార్యకర్తలకు సహకరిం చాలంటు మండల ప్రజలు కోరుకుంటున్నారు.

మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి

(మొదటి పేజీ తరువాయి) ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి వన మహోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఒక్కరోజే 68 వేల మొక్కలు నాటడం జరిగింది. ఎక్కడైతే చెట్లు నాటామో వాటిని అలా వదిలి వెయ్యకుండా వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలి. రాష్ట్రంలో అత్యంత అటవీ ప్రాంతం ఉన్న జిల్లాలలో అన్నమయ్య జిల్లా కూడా ఒకటి. దాదాపు 36శాతం భూభాగం అటవీ ప్రాంతంగా ఉంది. అయితే మనమందరం ఒక బాధ్యతగా అడవిలోని చెట్లను కాపాడుకోవాలి. జిల్లాలో మొక్కలను విరివిగా నాటాలి. బఫర్ జోన్లలో, రోడ్ల పక్కన, పార్కులు, పాఠశాలలు, కాలేజీలు, ఇంటి పరిసరాలలో ఎక్కడ వీలైతే అక్కడ చెట్లను పెంచుకోవాలి. ఈ సంవత్సరం జిల్లాలో రాయలసీమలో వర్షాలు చాలా తక్కువ పడ్డాయి. వర్షాలు పడాలన్నా, పంటలు పండాలన్నా కూడా మనందరికీ చెట్లు ఎంతగానో అవసరం. ఎక్కడైతే చెట్ల, సంపద వృక్ష సంపద, అటవీ శాతం ఎక్కువగా ఉంటుందో అక్కడ వర్షాలు బాగా పడతాయి. ఉపాధి హామీలో మొక్కలు నాటితే వాటి సంరక్షణకు లేబర్ ఖర్చులు కూడా ఇస్తారు. మనమందరం ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. మొక్కలు నాటడం ఒక్కటే కాదు సంరక్షించడం ముఖ్యమని ప్రజలకు కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారందరితో మొక్కలను నాటి సంరక్షిస్తామని చెట్ల సంపద, వృక్ష సంపదను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్, సబ్ డివిజనల్ అటవీశాఖ అధికారి శుభమ్, డివిజనల్ అటవీశాఖ అధికారి నాగమనేశ్వరి, సబ్ డివిజనల్ అటవీ అధికారి శ్రీనివాసులు, డ్వామా పీడీ మద్దిలేటి, మున్సిపల్ కమిషనర్ వాసుబాబు, బిజెపి జిల్లా ప్రెసిడెంట్ సాయి లోకేష్ కుమార్, ప్రైవేటు ఎడ్యుకేషనల్ స్టేట్ జేఏసీ కన్వీనర్ పి మదన్మోహన్ రెడ్డి, వివిధ శాఖ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, అర్చనా విద్యా సంస్థల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ ఫార్మర్ ఆయిల్, కాపర్ వైర్ చోరీ

విశాలాంధ్ర– లింగాల : ఎత్తిపోతల పథకానికి సంబంధించిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కాపర్ వైర్, ఆయిల్ ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. వివరాల్లోకి వెళితే లింగాల కుడికాలువ నుంచి ఎత్తిపోతల ద్వార తాతిరెడ్డిపల్లి, ఎగువపల్లి తదితర గ్రామాల చేరువులను కృష్ణ జలాలతో నింపేం దుకు ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లోని కాపర్ వైర్, 2500లీటర్ల ఆయిల్ దొంగలించారాని నీటి పారుదలశాఖ అధికారులు తెలిపారు. ఆయిల్, కాపర్ వైర్ సుమారు 25లక్షలు విలువ చేస్తుందని తెలుస్తుంది. ఆమేరకు లింగాల పోలీస్ స్టేషన్లో అధికారులు ఫిర్యాదు చేశారు.రెండు రోజుల క్రితం లింగాల కుడికాలువకు సిబిఆర్ నుండి అధికారులు సాగునీటిని విడుదల చేశారు. ఎత్తిపోతల పథకాల క్రింద ఉన్న చెరువులను నింపేదుకు మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్ లను అధికారులు పరిశీలిస్తున్న సమయంలో అపహరణకు గురైన విషయం బయటపడింది.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని సీఎంకు వినతి

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనలో అభివృద్ధి లో వెనుక బడిపోయిన రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా సహకరించాలని శుక్రవారం అమరావతి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారాపానందరెడ్డి సిఎం ను కోరారు.ఆర్ అండ్ బి రోడ్లు, కొత్త ఆర్టీసీ బస్టాండ్,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కోడూరు వెంకటగిరి రోడ్డు, గాలేరు నగిరి సాగునీటి ప్రాజెక్టు,మూత పడిన అప్పా జ్యూస్ ఫ్యాక్టరీ ను ప్రారంభించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి వివరించారు పెండింగ్ సమస్యలన్నింటిపై సమీక్ష సమావేశం నిర్వహించి దశల వారీగా అన్ని పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి విషయంలో అధిక ప్రాముఖ్యత ఇస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

చెట్టు ప్రగతికి మెట్టు

విశాలాంధ్ర- పీలేరు : చెట్టు ప్రగతికి మెట్టు అని అటవీ క్షేత్రాధికారి రామ్లు నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం పీలేరు రేంజ్ వారి ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమము బాలాజీ గురుకుల పాఠశాల ఆవరణము నందు జరిగినది. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లోకేశ్వం, కో ఆప్షన్ సభ్యులు షఫీ, టీడీపీ సీనియర్ నాయకులు కోటపల్లి బాబురెడ్డి, రామక్రిష్ణారెడ్డి, పోలిశెట్టి సురేంద్ర , శ్రీనాథరెడ్డి, సరేష్ రెడ్డి తదితరులు మరియు అటవీ శాఖాధికారులు సచియస్తులానా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రెడ్డి ఆయాతి, ఎఫ్ బి ఓ, జగన్, చంద్రకళ, బేస్ క్యాంప్ వోచర్లు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా జరపాలి

బెజవాడ దినేష్

విశాలాంధ్ర- పీలేరు : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని జనసేన పీలేరు నియోజకవర్గ ఇంచార్జి బెజవాడ దినేష్,జిల్లా కార్యదర్శి కలప రవి తెలిపారు. ఈ సందర్భంగా వారు పీలేరు లోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాటలాడుతు తమ నాయకుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల రోజు అన్నదానం, ప్రతి ఇంటికి చెట్టు వంటి సంఘ కార్యక్రమలు చేయాలని నియోజకవర్గంలోని అధ్యక్ష, కార్యదర్శులకు వారు సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,పీలేరు పవన్, మోహన్, గాయత్రి, రెడ్డెప్ప, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

మహిళకు రక్తదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరుకు చెందిన ప్రసన్న అనే 26 సంవత్సరాల గర్భిణికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా వారు శ్రీపాద శ్రీ వల్లభ అక్షయ సేవాసమితికు తెలపడంతో ఆమెకు ఆ సేవాసమితి అధ్యక్షుడు కొండల భరద్వాజ్ రెడ్డి రక్తదానం చేశారు. రక్తదానం చేసి ప్రాణాన్ని కాపాడినందుకు వారి కుటుంబ సభ్యులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. మానవ సేవయే మాధవ సేవ అని ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని తెలిపారు. అందరి ఆశీస్సులు, సహాయ సహకారాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

పుల్లంపేట ఏఐఎస్ఎఫ్ మండల కమిటి ఎన్నిక

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని పుల్లంపేట మండల ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నామని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి బాలసుబ్రమణ్యం తెలిపారు.మండల అధ్యక్షులుగా టి లవన్ తేజ, కార్యదర్శిగా ఇ ప్రవీన్ కుమార్, ఉపాధ్యక్షులుగా రెడ్డెయ్య, తరుణ్, చరణ్ సహాయ కార్యదర్శులుగా కుమార్, సంతోష్, కోశాధికారిగా పవన్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. పుల్లంపేట మండలంలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టామన్నారు.ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ నూతన కమిటీ ఏఐఎస్ఎఫ్ను బలోపేతం చేయాలన్నారు. విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలు చేపట్టి పరిష్కరించాలని పిలుపునిచ్చారు.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.

వడ్డెర ముద్దుబిడ్డ రవిని కోల్పోవడం దురదృష్టకరం

వడ్డెర మేధావుల ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ జీవానందం

విశాలాంధ్ర-గాలివీడు:వడ్డెర హక్కుల కోసం పోరాడిన ఉద్యమకారుడు గాలివీడు మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు మాధవరం రవి అకాలమరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని వడ్డెర మేధావుల ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ కె.జీవానందం విచారం వ్యక్తం చేశారు.శుక్రవారం సీనియర్ వైద్యులు డా.దేరంగుల లక్ష్మీప్రసాద్ తో కలిసి గాలివీడు మండలం ఎల్లంపల్లి నివాసంలో రవి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరంవారి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతిని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెరుల హక్కుల సాధనకై నిరంతరం శ్రమించే ఉద్యమకారుడు, వడ్డెర ముద్దు బిడ్డను కోల్పోవడం తీరనిలోటని వ్యాఖ్యానించారు.వారి వెంట వడ్డెర విద్యావంతుల వేదిక నాయకుడు పల్లపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంపై 5కే మారథాన్ రన్

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొండయ్య

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈ నెల 31న ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంపై అవగాహన కొరకు రాయచోటిలో 5కే మారథాన్ రన్ ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా... కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలో ప్రజలందరికీ, ముఖ్యంగా యువతకు ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పించేందుకు "యూత్ ఫెస్ట్" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు. ఈ "యూత్ ఫెస్ట్" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 31న ఉదయం 5.30 గంటలకు రాయచోటిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషుల) (చిత్తూర్ రోడ్) నుండి మదనపల్లె రింగ్ రోడ్, అనంతరం తిరిగి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు "5కే మారథాన్ రెడ్ రన్" కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి లోని యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేయాలి

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఎంఎస్ఎంఈ 1989 యాక్ట్ నిబంధనల మేరకు.. జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీసీ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల భద్రతా కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో కార్మికులకు రక్షణ కల్పించేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు జిల్లా స్థాయి కమిటీ ద్వారా పరిశ్రమల శాఖ, కార్మిక శాఖ, ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండల పరిధిలోని ఓ పరిశ్రమలో జరిగిన ప్రమాద ఘటన నేపథ్యంలో రాష్ట్రంలో అన్ని పరిశ్రమల్లో భద్రతా చర్యలు మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కార్యక్రమంలో ముందుగా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కృష్ణ మూర్తి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో అమోనియా వాడే పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అలాగే కెమికల్ ఫ్యాక్టరీలు, ఒక హెచ్పీసీ ఎల్ స్టోరేజ్, మరొక పెద్ద స్టోరేజ్ ఇండస్ట్రీ ఉందన్నారు. అయితే జిల్లాలో ఇప్పటివరకు తీవ్రమైన ప్రమాదాలు ఏవి జరగలేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సూరిబాబు, జిల్లా అగ్నిమాపక అధికారి అనిల్ కుమార్, డీటీసీ భరత్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పోలీసు, విద్యుత్ శాఖల అధికారులు, జిల్లాలోని అన్ని పరిశ్రమల యజమానులు, వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

నవాంధ్ర నిర్మాత చంద్రబాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చంద్రబాబు నేటి తరానికి దర్శనికుడు: ఎన్టీఆర్ పేరులా చంద్రబాబు నాయుడు పేరు కూడా చరిత్ర లో నిలిచిపోతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్బాష పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆంధ్ర రాష్ట్రంలో అత్యధిక కాలం సీఎంగా తెలుగు జాతి ఐక్యత, ఉన్నతి కోసం ఎంతో కృషి చేశారు. రాష్ట్రంలో బిడ్డలందరూ దేశ, విదేశాల్లో ఎక్కడ ఉన్న ముందు వరుసలో ఉన్నారంటే అది చంద్రబాబు ముందుచూపుతోనే సాధ్యమైంది. విభజన తరువాత ఎంతో సమస్యలతో మొదలైన నవ్యాంధ్రకు సమస్యలను అధిగమించే ప్రయత్నం చేశారు. 2019 ఎన్నికల సమయంలో జగన్ నవరత్నాల పేరు మోసం చేసి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాన్ని మరో 30 ఏళ్ళ వెనక్కి తీసుకు వెళ్లిపోయారు. చంద్రబాబు రాష్ట్రశ్రేయస్సు కోసమే నిరంతర శ్రామికునిగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాంబ దేవేంద్ర రమణారెడ్డి అంజద్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థి ప్రవీణ్కు న్యాయం జరగాలి

సీఐ కి ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాధవ్ వినతి

విశాలాంధ్ర- పీలేరు : కలికిరి మండలంలో ఉన్నటువంటి జేఎన్టీయూఏ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రవీణ్ (21) కడప జిల్లా మైదుకూరు ఈనెల 12వ తారీఖున కళాశాలలో చేరి 23 తేదీ వచ్చి రెండు రోజులపాటు హాస్టల్లో ఉండి తరువాత అక్కడి నుంచి విద్యార్థి కళాశాలలో తమ సీనియర్లు ర్యాగింగ్ చేస్తున్నారని నెపంతో ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు చెప్పలేక కళాశాలకు రాలేక తనలో తాను కుంగిపోయి మనస్థాపానికి గురై ఇంటిదగ్గర పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుని తిరుపతి సిమ్స్ హాస్పిటల్ కి విద్యార్థి తల్లిదండ్రులు చేర్పగా చికిత్స పొందుతూ చనిపోయాడని న్యూస్ పేపర్స్, సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆకతాయిలా ఆగడాలు రోజురోజుకీ విజృంభిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అనేక రకాల పద్ధతుల్లో విద్యార్థిని, విద్యార్థులు ర్యాగింగ్ భూతాలకు బలైపోతున్నారు అని అన్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ర్యాగింగ్ల పైన ఈవిటీజింగ్ ల పైన అనేక రకాల పద్ధతుల్లో అవగాహన కనిపిస్తున్నప్పటికీ అనేక రకాల కార్యక్రమాలు చేయిస్తున్నప్పటికి ఇలాంటి రౌడీ మూకలు తయారవుతున్నారని ఇలాంటి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకొని విద్యార్థిని విద్యార్థులను కాపాడాలని కలికిరి సీఐ కి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. కలికిరి జేఎన్టీయూఏ లో చదువుతున్న విద్యార్థి ప్రవీణ్ ఆత్మహత్య చేసుకొని చనిపోవడానికి గల కారణాలు సీఐ సమగ్ర విచారణ జరిపి నిందితులు ఎవరైతే ఉన్నారో వారిపై ర్యాగింగ్ కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుని ఇలాంటి కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంటారని, విద్యార్థి ప్రవీణ్ కు న్యాయం చేస్తారని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా కోరుకుంటున్నామని అన్నారు. అలా లేనియెడల విద్యార్థి ప్రవీణ్ కు న్యాయం జరిగేంతవరకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ముందు ఉండి విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

జిల్లా బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ రాజు

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: భారతీయ జనతా పార్టీ కేంద్రం ప్రభుత్వంపిలుపుమేరకు, సెప్టెంబర్ 2న తారీకు నుండి దేశవ్యాప్తంగా మరియు, రాష్ట్ర వ్యాప్తంగా, భారతీయ జనతా పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేసుకోవడం జరుగుతుంది. గతంలో 2014లో 9.2 కోట్ల మంది భారతీయ సభ్యత్వ నమోదు చేసుకోవడం జరిగింది. ప్రపంచ చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ సభ్యత నమోదుగా అవతరించింది అలాగే 2019సంవత్సరం నందు 7.8 కోట్లు దాదాపు 16 కోట్ల మందిమంది సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లో సుమారు 35 లక్షల మంది భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవడం జరిగింది. సభ్యత్వ నమోదు యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 8800002024 మిస్డ్ కాల్ ద్వారా మీ మొబైల్ ఫోన్లు, యాప్ ద్వారా, మరియు నమో యాప్ ద్వారా అన్నమయ్య జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్ సూచిన మేరకుఅన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు తెలియజేశారు.

ప్రజా పింఛన్ల పంపిణీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి:ఎమ్మెల్యే కిషోర్

విశాలాంధ్ర- పీలేరు : నేడు ప్రజా పింఛన్ల పంపిణీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ,పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. పింఛన్లు ప్రతి లబ్ధిదారులకు, అవ్వ తాతలకు అందేవిధంగా చూడాల్సిన భాధ్యత ఉందని తెలిపారు. ఆదివారం, సెలవు దినాలు వస్తే గత ప్రభుత్వం పించన్లు పంపిణి చేయలేదని, సీఎం చంద్రబాబు నాయుడు మంచి నిర్ణయం తీసుకొని సెప్టెంబర్ నెల ఒక రోజు ముందుగానే పించన్లు పంపిణి చేస్తున్నామని తెలిపారు. అలాగే ప్రజా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి నాయకుడు సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలని తెలిపారు. మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు,పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేయాలన్నారు.. స్థానిక లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసి (టెస్ట్ మోనియల్స్) సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలన్నారు.

దోమల అంతంతోనే వ్యాధుల నివారణ సాధ్యం

విశాలాంధ్ర- పీలేరు : దోమల అంతంతోనే అంటు వ్యాధుల నివారణ సాధ్యమని రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ కుమార్ తెలిపారు. శుక్రవారం రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. అలాగే జ్వర బాధితులు, దోమ లార్వాల కొరకు సర్వే చేసి, లార్వాను గుర్తించి తొలగించారు. ఈ సందర్భంగా చిరు వ్యాధులకు చికిత్స అందించడంతో పాటు కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగీ పట్ల అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించడం ద్వారా దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి, వాటిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ జయలక్ష్మి, సబ్ యూనిట్ ఆఫీసర్ విద్యాసాగర్, హెల్త్ ఎడ్యుకేటర్ ఉషారాణి, పర్యవేక్షకులు చిన్నప్ప, ఎం.ఎల్.హెచ్.పి చంద్రలేఖ, ఆరోగ్య కార్యకర్తలు అయేషా, రమాదేవి, లావణ్య, ఆశ కార్యకర్తలు లక్ష్మీదేవి, సుమలత, నందిని, నారాయణమ్మ, పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ మరియు నిర్మూలనా మండలి మరియు కడప జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో "మీకు తెలుసా" ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్-2024 అవగాహన కార్యక్రమంను వైయస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజి ప్రొద్దుటూరు నందు మీకు తెలుసా హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్స్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్, డాక్టర్ ప్రదీప్‌కుమార్ రెడ్డి, సైక్రియాట్రిస్ట్ డాక్టర్ కవిత ప్రసన్న, డిఎస్ఆర్‌సి కౌన్సిలర్ శ్రీరాములు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్‌కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రెండు నెలల పాటు(ఆగస్టు 12 నుండి అక్టోబర్ 11వ తేదీ వరకు) న్యాకో నేతృత్వంలో మీకు తెలుసా రాష్ట్ర స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హెచ్ఐవి/ఎయిడ్స్, ప్రసార మార్గాలు, హెచ్ఐవి చట్టం 2017, 1097 టోల్ ఫ్రీ నెంబర్‌పై అవగాహన కల్పించారు. డాక్టర్ కవిత ప్రసన్న మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక స్థితులు, ఒత్తిడుతు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఈఆడీఎసఎ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పుల్లయ్య, భాగ్య, ఉమామహేశ్వరి, సునీత మరియు మెంటల్ హెల్త్ సిబ్బంది భాస్కర్, సుమన్ బాబు, పవన్‌లు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు



విశాలాంధ్ర – సంబేపల్లి : సెప్టెంబర్ 3 వ తేదీ నుండి అక్టోబర్ 7వ తేదీ వరకు జరగబోవు రెవెన్యూ సదస్సులును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎస్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మండలం లోనే 13 రెవెన్యూ గ్రామాలలో రైతులు ఆయా గ్రామ పరిధిలో సచివాలయాల వద్ద జరిగే రెవెన్యూ సదస్సు కు హాజరు అయి తమ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించుకోవచ్చున్నారు రెవెన్యూ సదస్సు లు గ్రామాల వారీగా సెప్టెంబర్ 3న నారాయణరెడ్డిగారి పల్లె, 5న మోటకట్ల, ప్రకాశ్ నగర్ కాలనీ, 9న గుణ్ణికుంట్ల, 11న గురిగింజకుంట, 13న దుద్యాల, 17న సంబేపల్లె, 19న రౌతుకుంట, 21న దేవపట్ల, 26న నాగిరెడ్డి గారిపల్లి, 28న గుట్టపల్లి, 30న ఎస్ సోమవరం, అక్టోబర్ 3న శెట్టిపల్లి, 7న శెట్టిపల్లి జరుగుతుందని తెలిపారు.

నియోజక వర్గాల వారీగా జాబ్ మేళా క్యాలెండరు ఆవిష్కరణ

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో బహుళ జాతీయ కంపెనీలు హాజరు:కలెక్టర్



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 9-00 గంటలకు రాయచోటి లోని పాలిటెక్నిక్ కళాశాలలో మరియు మదనపల్లి లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ లి కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాబి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని లిఅన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీ. చామకూరి శ్రీధర్ గారు తెలియజేశారు, ఈ జాబ్ మేళా లో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని వాటి ద్వారా నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయ న్నారు. ఈ జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, బి. ఫార్మసీ /ఎం. ఫార్మసీ, నర్సింగ్ / ఎనీడిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈ జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 30 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7799587687, 8897776368, 9741432931 ఫోన్ నంబర్స్ కు సంప్రదించగలరని తెలియజేశారు.అర్హత కలిగిన అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యనారాయణ గారు, పిడి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ పాల్గొన్నారు.

వనమహోత్సవంలో ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణంలో ప్రజలు మొక్కలు నాటాలని ప్రజలకు పిలుపునిచ్చిన పుట్టా రాష్ట్ర వ్యాప్తంగా వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది.వర్షాలు కురవాలంటే ఆక్సిజన్ సమృద్ధిగా అందాలంటే చెట్లే ప్రధానం అన్న ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ చైర్మన్ చంద్ర కమిషనర్ జబ్బార్ మీయా పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు టీడీపీ కౌన్సెలర్ లు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బి ఎన్ శీను, ఆకుల కృష్ణయ్య, ధనపాల రవి,రేనాటి, పాశం మారుతి, మాచునూరు సుబ్బరాయుడు, నారాయణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల మీటింగ్ కు డుమ్మా కొట్టిన సర్పంచులు

ప్రజా సమస్యల పైన స్పందించని సర్పంచులు

విశాలాంధ్ర- అట్లూరు : అట్లూరు మండల మండల సమావేశానికి సర్పంచులు డుమ్మా కొట్టడంతో ప్రజా సమస్యలను మండల సమావేశంలో సమస్యలు పరిష్కరించు కోవాల్సిన సర్పంచులే డుమ్మా కొట్టడంతో మండల సమావేశం సభ నిర్వీర్య పోయింది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సర్పంచులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సర్పంచులకే అధికారాలు ఉండే విధంగా ఒకపక్క ప్రభుత్వం కృషి చేస్తుంటే అట్లూరు మండలంలోని కామసముద్రం , వరికుంట సర్పంచ్ మినహా మండలంలోని పదిమంది సర్పంచులు బాధ్యతగా పనిచేయకుండా మండల సమావేశానికి హాజరు కాకుండా డుమ్మా కొట్టడం అట్లూరు మండల ప్రజలు నిర్వీర్య పోయారు. మండల అధికారులు కూడా ప్రింట్ మీడియా పాత్రికేయులను కానీ ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందిని గాని పిలవకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అట్లూరు మండల ప్రజలు అనుకుంటున్నారు.

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల నందు గుడ్లవలేరు ఇంజనీర్ కళాశాలలో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ బాత్ రూముల్లో హిడెన్ కెమెరాలు 3వందలకు పైగా వీడియోలు విషయం బయటకు పొక్కకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజి అమానవీయ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలి అన్నారు. చదవు,సంస్కారం నేర్పాల్సిన విద్యాసంస్థలు...పిల్లలకు ఏం నేర్పుతున్నాయోనన్న ఆలోచనలో పడేసింది. ఉన్నత చదువుల కోసం ఆడపిల్లలను కాలేజీలకు పంపితే..వారి మాన ప్రాణాలకు రక్షణ లేదనడానికి ఈ ఘటనే మరో నిదర్శనం అన్నారు. కాలేజీల్లో పర్యవేక్షణ కొరవడిందనడానికి సజీవ సాక్ష్యం. యాజమాన్యాల నిర్లక్ష్యానికి నిలువెత్తు దర్పణం. కాసుల కక్కుర్తి తప్పా.. భద్రత ప్రమాణాలు గాలికొదిలేశారన్నారు. దానికి ఈ ఘటనే ఉదాహరణ. ఈ ఘటనపై సాధారణ విచారణ కాదు. ఫాస్ట్రాక్ విచారణ జరగాలి అన్నారు.తక్షణం ఉన్నతస్థాయి కమిటీ వేయాలి. సీనియర్ ఐపీఎస్ అధికారులతో విచారణ జరగాలి. బాత్ రూముల్లో కెమెరాలు పెట్టింది ఎవరో వెంటనే తేల్చాలి. రాజకీయ నాయకుడి కొడుకా..కూతురా కాదు.. కెమెరాలు పెట్టింది ఎవరైనా..ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాల్సిందే. మరోసారి ఇలాంటి అఘాయిత్యానికి ఒడిగట్టాలంటే భయపడేలా చర్యలు ఉండాల్సిందే అన్నారు. బాత్ రూముల్లో రికార్డ్ అయిన ఏ వీడియో కూడా పబ్లిక్ కాకుండా చూడాలని పోలీస్ శాఖకు రాష్ట్ర ప్రభుత్వ ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలపై మరోసారి జరగకుండా చూడాలన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, జిల్లా కమిటీ సభ్యులు జస్వంత్, నరేష్, చెంగయ్య, గురునాథ్, జూనియర్ కళాశాల విద్యార్థులు నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: చమర్తి

విశాలాంధ్ర - రాజంపేట: పర్యావరణ పరిరక్షణకు, జీవకోటి మనుగడకు మొక్కలే కీలక మని టిడిపి పార్లమెంట్ అధ్యక్షు లు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శుక్రవారం రాజం పేట మండల కేంద్రంలోని ఎస్సార్ పాలెం వద్ద అటవీ శాఖ రేంజర్ నారాయణ ఆధ్వర్యంలో అట్టహాసంగా వన మహో త్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవరాశి మను గడకు మొక్కలే ఆధారమని, ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్కను నాటి వాటిని సంరక్షించు కోవాలన్నారు. పట్టణీకరణ వలన చెట్లు నరుకుతూ అటవీ సంపద కోల్పోవడంతో నేడు ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తు న్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తం గా అధిక ఉష్ణోగ్రతలు, అతివృష్టి, అనావృష్టితో ప్రకృతి విలయతాండవం చేస్తోం దని., వృక్ష సంపదను కోల్పోవడం వలన, ఈ వైపరీత్యాలు సంభవిస్తున్నాయని అన్నారు. పర్యా వరణం సమతుల్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా బాధ్యతా యుతంగా ఉంటూ స్వచ్ఛందంగా మొక్కలు నాటి వృక్షజాతి ని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం నగరవణం లో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగానే రాజు పాఠశాల ఎన్సిసి, స్కౌట్ విద్యార్థులు విరివిగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్. సుధాకర్, రూరల్ సీఐ రామాంజనేయుడు, సతీష్ రాజు, టిడిపి నాయకులు డి.ఆర్.ఎల్ మణి, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులు ధర్నా

విశాలాంధ్ర జమ్మలమడుగు : నేషనల్ మజ్దూర్ యూని టి అసోసి యేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు జమ్మలమడుగు డిపో గ్యారేజీ గేటు ఎదురుగా ఉద్యోగస్తులు ప్లే కార్డ్ లు పట్టుకుని ధర్నా కార్యక్రమం నిర్వహించినట్లు డిపో అధ్యక్ష, కార్యదర్శులు పి.బ్రహ్మం, కే .శివుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత ఏపీపీటీడీ ఉద్యోగస్తులకు జీవో నెంబర్ 114 ప్రకారం టిఆర్ బి సెక్రెటరీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని తాము కోరుతున్నామన్నారు. రీజనల్ కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ ఉద్యోగస్తులకు రావాల్సిన నైట్ అవుట్ డే అవుట్ లు శాలరీ బిల్లులో కలపడం లేదన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగస్తుల సరెండర్ లీవ్ డబ్బులను సైతం ఇంతవరకు ట్రెజరీ అధికారులు జమ చేయలేదన్నారు. ఉద్యోగస్తులకు రావాల్సిన యూనిఫామ్ అలవెన్స్, 15 రోజులు డిఏ అరియర్స్ ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కమిటీ మెంబర్ శ్రీనివాసులు, కాంతయ్య, గ్యారేజ్ కార్యదర్శి ఎస్.ఎం. వలి, మరియు అధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

మండలంలో పింఛన్లు తొలగింపు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని 9 గ్రామ పంచాయతీలలో 25 పింఛన్లను తొలగించారు. వారి సర్టిఫికెట్లు సరిలేనంత వలన తొలగించడం జరిగిందని వెరిఫికేషన్ లో భాగంగానే తొలగించడం జరిగిందని వీటిపై మళ్ళా వెరిఫికేషన్ చేపట్టి అర్హులైన వారికి పింఛన్లు వచ్చే విధంగా చూస్తామని మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి ఒక ప్రకటన పేర్కొన్నారు. తొలగించిన పంచాయితీలు ఎగువ నేలటూరు పంచాయతీలో,1) గొడ్లవీడు,1,) మల్లె పల్లె పంచాయతీ లో4) మూడమాల,8) తోట్లపల్లి 1) పలు గురాళ్లపల్లె, 1) సోమిరెడ్డి పల్లె సచివాలయం వన్ లో 1) సచివాలయం టు లో5) సచివాలయం 3లో మొత్తం తొమ్మి ది పంచాయతీలలో 25 పింఛన్లను తొలగించినట్లుగా త్వరలో వెరిఫికేషన్ చేపడుతామని నిజమైన లబ్ధిదారులకు పింఛన్ వచ్చే విధంగా చూస్తామని అధికారి తెలిపారు. ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు సూచనలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తెలుగు దేశంపార్టీ యువ నాయ కులు ముక్కా సాయివికాస్ రెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం వన మహోత్సవ కార్య క్రమం లో భాగంగా ఓబులవారిపల్లి మం డలం ముక్కావారిపల్లి సంజీవపురం గురు కుల పాఠశాలలో ఎమ్మెల్యే, చిట్వేల్ మండలం రాజుగుంట గ్రామపంచాయ తీలోని అనుం పల్లి లో ముక్కా సాయివికాస్ రెడ్డి ఫారెస్ట్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడమేకాదు వాటిని భాద్యతగా సంరక్షించాల న్నారు. పాఠశాలలలో, కళాశాలలో, ప్రభుత్వం కార్యా లయాల ప్రాంగణాలలో ప్రదాన రహదారుల వెంబడి ఖాళీ ప్రదేశా లలో,ఇంటి పరి సర ప్రాంతాలలో మొక్కలు నాటి పచ్చ ధనాన్ని పరచాల న్నారు. అప్పుడే వర్షాలు పుష్కలంగా కురుస్తాయన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం కూడ వన మహోత్సవ కార్యక్రమానికి అధిక ప్రాముఖ్యత ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సింగమాల మల్లిఖార్జున రెడ్డి, మహేంద్రర్ రెడ్డి,బత్తిన వేణుగోపాల్ రెడ్డి,సాంబ రమణరాజు, స్థానిక కూటమి నాయకులు, గురుకుల పాఠశాల అధ్యాపక బృందం, చిట్వేల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ధీరాజ్,వారి సిబ్బంది శ్రీనివాసులు,సావిత్రి,కెవి సుబ్బయ్య, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్విజ్ పోటీలు

విశాలాంధ్ర -కడప : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కడప వారు, మరియు జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలు, హైస్కూల్ విద్యార్థులకు శుక్రవారం మధ్యాహ్నం 3.00. నుండి 4.00 వరకు స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ బాలల ఉన్నత పాఠశాల కడప నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి యస్. రవిబాబు గారు, మరియు డిప్యూటీ డీఈఓ రాజగోపాల్ రెడ్డి, ఎంఈవో గంగిరెడ్డి గారు మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ బాలల ఉన్నత పాఠశాల హెడ్ మిస్ట్రెస్ మరియా రాణి, మరియు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎల్. అలీ హైదర్ వైద్య శాఖ సిబ్బంది నిర్వహించారు, మరియు విజేతలను ప్రకటించడం జరిగింది. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు 6 వ తేది సెప్టెంబర్ రోజున విజయవాడ నందు హాజరు కావలసి ఉంటుంది. ప్రథమ బహుమతి 5000/- జమ్మలమడుగు, రెండవ బహుమతి 4000/- కడప (మునిసిపల్ హైస్కూల్ (మెయిన్)) తృతీయా బహుమతి 3000/- కడప (మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ బాలల ఉన్నత పాఠశాల) లకు విజేతలందరికీ ప్రశంస పత్రాలు మరియు నగదు బహుమతి అధికారుల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది, రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయిలో (క్యాష్ ప్రైజ్) వారి సొంత ఖాతాలో (బ్యాంక్) జమ చేయడం జరుగుతుంది .అని అధికారులు చేప్పారు. ముఖ్య అతిథి అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి యస్. రవిబాబు గారు, మరియు డిప్యూటీ డీఈఓ రాజగోపాల్ రెడ్డి మద్దడుచు హెచ్ ఐవి అవగాహనలో ప్రతిఒక విద్యార్థి బాధ్యత వహించి జాగ్రతలు పాటిస్తే హెచ్ ఐవి రహిత సమాజాన్ని నిర్మించవచ్చుని తెలిపారు. చివరగా ఈ కార్యక్రమములో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ, ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్ మాట్లాడుతూ హెచ్ఐవి నియంత్రణలో వైద్య శాఖా వివిధ రకాలైన నియంత్రణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ఎకౌంటు అసిస్టెంట్ ఆఫ్రోజ్, ప్రోగ్రాం అసిస్టెంట్ ఎస్ఏ సాదిక్, పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

వైవీయూని రాజకీయాలకు వాడుకుంటున్న టీడీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-కడప రూరల్ : అవినీతి అక్రమాలకు అనైతిక అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడిన వైవియూ ఇంచార్జ్ ఉపకులపతి (కామా చార్య) ఆచార్యా కే కృష్ణారెడ్డిని నియమించడం రాజకీయం కాదా అని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి వలరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వీ గంగాసురేష్ శుక్రవారం కడప హోచ్ మిన్ భవన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై వి యు లో పనిచేస్తున్న ఆచార్యకే కృష్ణారెడ్డి విశ్వవిద్యాలయం అనేక లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, తన దగ్గర పరిశోధన చేస్తున్న పరిశోధక విద్యార్థులను తన ఇంటి పని, వ్యక్తిగత పనులకు వాడుకోవడం తోపాటు ఫెలోషిప్ లో కూడా తన కక్కుర్తిని ప్రదర్శించేవాడన్నారు అంతేకాకుం డా తన రాసలీలలు గుట్టు చప్పుడు కాకుండా కొనసాగించే వాడనన్నారు . తన కామ క్రీడలతో ఎంతోమంది నాశనమయ్యారని ,కుటుంబాలు చిన్నభిన్నమయ్యాయన్నారు ప్రిన్సిపాల్ గా ఉన్నప్పుడు ఓ మహిళా ఉద్యోగిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తిం చ డం కాల్ రికార్డులు బయ టికి రావ డంతో ఆయన కామక్రీడల న్నీ బయట పడ్డాయన్నారు. గత 25 రోజులుగా పోరాటం చేస్తు న్న రాష్ట్ర ప్రభుత్వం మరి యు ఉన్నత విద్య ప్రిన్సిపల్ సెక్రెటరీ సౌరవ్ దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి చలనం లేకపోవ డం బాధాకరమైన విషయమన్నారు. యూనివర్సిటీ ని టిడిపి ప్రభుత్వం రాజకీ యాలకు వాడు కుంటుంది అనడానికి ఇదొక నిలువెత్తు సాక్ష్యమన్నారు. వై వి.యు విసిని తొలగించే వరకు పోరా టం ఆగదని రేపు తరగతుల బహిష్కరణ. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి చేస్తున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శివశంకర్ , నగర ఉపాధ్యక్షులు తేజ , అకిరా నందన్ , రాజేష్, మస్తాన్ షరీఫ్ సాయి , పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

లైన్‌మెన్‌పై వైసీపీ నేతల దాడి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : విద్యుత్ బకాయిలు అడిగినందుకు లైన్‌మెన్ సురేష్‌పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, ఆయన కుమారుడు శ్రీకర్‌రెడ్డిలు శు క్రవారం దాడి చేసి గాయపరిచారని ఒంటిమిట్ట ఎస్ఐ శివప్రసాద్ తెలిపారు. మండలంలోని కొత్తమాధ వరంలో నివాసం ఉంటున్న ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి ఇంటి విద్యుత్ బకాయిలు రాబట్టేందుకు లైన్‌మెన్ సురేష్ వెళ్లాడు. అయితే నువ్వు ఏమైనా ఏఈనా లేక డీఈ వా అంటూ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి ఆయన కుమారుడు లైన్‌మెన్ సురేష్‌ను గాయపరచినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బ్రహ్మ సాగర్‌కు కృష్ణా జలాలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : పరిధిలోనే తెలుగు గంగా రిజర్వాయర్ కి కృష్ణ జలాలు శ్రీశైలం నుండి బ్రహ్మ సాగరకు గురువారం అర్ధరాత్రి నుండి ఎస్సార్ టు పూర్తిగా నిండి బ్రహ్మ సాగరకు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల విడుదల చేశారు ప్రభుత్వం అనుమతితో నీటిని బ్రహ్మసాగరకు విడుదల చేస్తున్నట్లు రిజర్వాయర్ అధికారి, నాగేశ్వరరావు తెలిపారు. ఇటు వల్ల కృష్ణ జలాలు శ్రీశైలం రిజర్వాయర్ నుండి ఎస్ ఆర్ వన్ ఎస్ ఆర్ టు పూర్తిగా నిండి గురువారం అర్ధరాత్రి నుండి బ్రహ్మసాగరకు నీరు చేరుతు న్నాయని ప్రస్తుతం సాగర్ కు నీరు 1000 క్యూసెక్కులు మీరు వస్తుందని ప్రభుత్వం అనుమతితో అధికారుల ఆదేశాలు మేరకు నీరు మల్లి పెరిగే అవకాశం ఉందని ఈ ప్రాంత ప్రజల కోసం సాగునీరు తాగునీరు దృష్టిలో పెట్టుకొని నీరును మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదే శాల మేరకు సీఎం చంద్రబాబు నాయు డు డిప్యూటీ సీఎం, పవన్ కళ్యాణ్, భారీ నీటి శాఖ మంత్రి అనుమతితో సాగరకు నీళ్లు బ్రహ్మ సాగరకు నీరు వస్తున్నాయని ఆయన తెలిపారు.

ఫ్రీహోల్డ్ భూముల పరిశీలన

విశాలాంధ్ర-గాలివీడు: నిర్దేశిత గడువు లోగా ఫ్రీహోల్డ్ రిజిస్ట్రేషన్ భూముల పరిశీ లన పూర్తి చేస్తా మని తాసీల్దార్ భాగ్యలత తెలిపారు. శు క్రవారం మండ లంలోని అరవీడు గ్రా మంలో రైతులతో కలిసి భూములు పరి శీలించారు. ఆమె మాట్లాడుతూ మండ లంలో ఫ్రీహోల్డ్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ చెల్లబోవని స్పష్టం చేశారు. సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభ మయ్యే రెవెన్యూ సదస్సులను రైతులం దరూ సద్వినియో గం చేసుకోవాలని సూచించారు. ఆమె వెంట మండల సర్వేయర్, వీఆర్వో, పాల్గొన్నారు.